Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 140 | Saturday : 17.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :140 | శనివారం : 17.05.2025 | వెల : 3 | పేజీలు : 4






## 'ట్రైలర్ మాత్రమే చూశారు.. పాక్ తీరు మారకపోతే పూర్తి సినిమా చూపిస్తాం

- పాకిస్తాన్‌పై భారత్ విజయానికి ఎయిర్‌బేస్ సాక్ష్యం
- పహల్గాం దాడి, ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌ను ప్రపంచమంతా చూసింది
- పాకిస్తాన్‌లో ఉగ్రశిబిరాలను ధ్వంసం చేశాం
- బోర్డర్ దాటకుండానే పాక్ ఉగ్ర శిబిరాలను నాశనం చేశాం

## సత్తా చాటిన ఆకాశ్

- భారత్‌పై పాక్ ప్రయోగించిన డ్రోనులు, క్షిపణలతోపాటు మైక్రో యూఏవీలను సైతం ఈ క్షిపణి అడ్డుకొంది
- వాతావరణం, భూభాగంతోపాటు రాడార్ నుంచి డేటాను సంగ్రహించి అప్పటికప్పుడు స్వయంగా నిర్ణయం తీసుకుని ఈ దాడులను ఈ క్షిపణులు తిప్పికొట్టాయి

### విశాఖలో నిర్వహించే యోగా డే

# రికార్డు సృష్టించాలి

- జూన్ 21న యోగా డే కార్యక్రమానికి ప్రధాని మోదీ రాక
- ఆర్.కె. బీచ్ వద్ద లక్షల మందితో యోగాసనాలు
- అధికారుల సమీక్షలో సీఎం చంద్రబాబు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

విశాఖపట్నంలో జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం రికార్డు సృష్టించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. యోగా డే కార్యక్ర మంలో ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్న దృష్ట్యా చరిత్ర లో నిలిచిపోయేలా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యాచరణపై క్యాంప్ ఆఫీస్‌లో శుక్రవారం సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' ను ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్‌గా తీసుకున్నారు. 'జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. ప్రధాని వస్తున్న ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించడంతో పాటు..రాష్ట్రంలో యోగా అభ్యాసానికి ఇది నాంది పలకాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలి. కనీసం రెండు కోట్లమందికి ఈ కార్యక్రమం చేరాలి. 'యోగాంధ్ర-2025' - మిగతా3లో



### మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై

# దర్యాప్తు చేయించగలరా..


సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాలు

కాంగ్రెస్ పార్టీ కమీషన్ సర్కార్ నడిపిస్తోంది

దురదృష్టవశాత్తూ ఇది బహిరంగంగా రహస్యంగానే ఉంది

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

మంత్రుల దగ్గర ఏ పని జరగాలన్నా.. ఏ ఫైల్ కదలాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందేనని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఎట్టకేలకు కొన్ని నిజాలు మాట్లాడినందుకు మంత్రి కొండా సురేఖకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కమీషన్ సర్కార్ నడిపిస్తోందని - మిగతా3లో



## కాళేశ్వరం కమిషన్ నిర్ణయం..

## వారిని బహిరంగ విచారణకు పిలవొద్దు

- కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు ఊరట
- లీగల్ సమస్యలు రాకూడదనే ఉద్దేశ్యంతో వారిని విచారణకు పిలవకూడదని నిర్ణయం

### తుల్‌బుల్‌పై ఒమర్, మెహబూబా

## మాటల తూటాలు

- అత్యంత అవసరమైన, జీవనాధారమైన నీటిని ఆయుధంగా మార్చడం అవమానవీయం
- ఈ ప్రాజెక్టు పూర్తయితే నావిగేషన్ కోసం జీలంను ఉపయోగించుకునేందుకు మార్గం సుగమం అవుతుంది
- దిగువన ఉన్న విద్యుత్ ప్రాజెక్టుల్లో విద్యుదుత్పత్తి మెరుగుపడుతుంది"

### చివరి గింజ వరకు మద్దతు ధరపై

## ధాన్యం కొనుగోలు



- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి
- హమాలీలు రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు.
- ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్



### భారత్ వ్యూహాత్మక

## సత్తాను ఆపరేషన్ సిందూర్ చాటింది


- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా
- దేశ వ్యూహాత్మక్మ వృద్ధి, నిర్వహణ సామర్థ్యాలకు 'ఆపరేషన్ సిందూర్' ఒక ఉదాహరణ
- ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) ఆధ్వర్యంలో కొత్తగా ప్రారంభించిన మల్టీ ఏజెన్సీ సెంటర్ (ఎంఏసీ) పనిచేస్తుంది
- దేశవ్యాపంగా ఉన్న వివిధ భద్రతా సంస్థలు, నిఘా ఏజెన్సీల మధ్య సమచార మార్పిడి, సమన్వయానికి ఎంఏసీ కృషి చేస్తుంది

## రక్షణ రంగ బలోపేతంపై కేంద్రం ఫోకస్

- డిఫెన్స్‌కు బడ్జెట్‌లో మరో రూ.50వేల కోట్లు పెంపు..!
- డిఫెన్స్‌కు కేటాయించే బడ్జెట్‌ను మరింత పెంచాలని యోచిస్తున్నట్లు సమాచారం
- పార్లమెంట్ శీతాకాల సమావేశంలో రూ.50వేల కోట్లకు సంబంధించిన సప్లిమెంటరీ పద్దును కేంద్రం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది



# జవాన్లకు సెల్యూట్



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

పాకిస్తాన్ పై భారత్ సాధించిన విజయానికి గుర్తుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. విజయవాడలో తిరంగా ర్యాలీ నిర్వహించింది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు, ఆ పార్టీ రాజమండ్రి లోక్ సభ సభ్యురాలు పురంధేశ్వరి.. ఈ ర్యాలీలో పాల్గొన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఈ మూడు పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు దీనికి హాజరయ్యారు. జాతీయ జెండాలను చేతబట్టుకుని సైనికులకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. వందేమాతరం అంటూ నినదించారు. భారత ఆర్మీ పరాక్రమానికి గుర్తుగా 175 నియోజకవర్గాల్లో తిరంగా ర్యాలీని చేపట్టామని అన్నారు. 18వ తేదీ వరకు ఈ తిరంగ యాత్రలు కొనసాగుతాయని వివరించారు. ప్రజలందరూ ఇందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. భారత్ ఎప్పుడు కూడా వేరే దేశంపై యుద్ధానికి పోలేదని, ఉగ్రవాదంపై మాత్రమే నిరంతరాయంగా పోరాడిందని అన్నారు. ఉగ్రవాదం.. ఈ ప్రపంచం మొత్తాన్ని పట్టి పీడిస్తోం దని, దీనిపై పోరాడే ఏకైక దేశం భారత్ ఒక్కటేనని అన్నారు. ఉగ్రవాదం పై పోరాడే నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక్కడేనని స్పష్టం చేశారు. పహల్గామ్ పేరు వినగానే రోషం, ఉద్వేగం, కోపం, బాధ, ఆవేశం పొంగుకొస్తుందని చంద్రబాబు అన్నారు. ఆ విషాదం గుర్తుకొచ్చి రక్తం మరిగిపోతుందని చెప్పారు. భార్య ముందే భర్తను, కొడుకు ముం దే తండ్రిని ఉగ్రవాదులు మతం పేరు అడిగి మరీ చంపేశారని, ఇదెక్కడి న్యాయమని చంద్రబాబు ప్రశ్నించారు. ఇవన్నీ చూసిన తరువాతే ప్రధాని మోదీ ఆపరేషన్ సింధూర్కు శ్రీకారం చుట్టారని చంద్రబాబు గుర్తు చేశారు. జాతీయ పతాకాన్ని చూడగానే అందరిలోనూ ఉత్సాహం ఉరకలు వేస్తుందని, అలాంటి జెండాకు రూపకల్పన చేసిన - మిగతా3లో

# ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీ హరితవిప్లవానికి బ్లూ ప్రింట్..

**రెన్యూ పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్ ఏర్పాటుతో సీమకు మహర్దశ**

**తండ్రికి తగ్గ తనయుడుగా మంత్రి నారా లోకేష్ అడుగులేస్తున్నారు...**

**లోకేష్‌కు అభినందనలు తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు...**



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 16:**
ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ పాలసీ హరిత విప్లవానికి బ్లూ ఫ్రింట్ అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలిపారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని.., రాయలసీమలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా కూటమి పభుత్వం పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. రెన్యూ పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్ ఏర్పాటుతో సీమకు మహర్దశ పట్టనుందని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం, బేతపల్లిలో 22 వేల కోట్లతో ఏర్పా టు చేయనున్న రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్‌కు శుక్రవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు శంకుస్థాపన చేసిన నేపథ్యంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా లోకేష్‌బాబుకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఏపీలో ఉత్పత్తి అయ్యే ప్రతిమెగావాట్ విద్యుత్ ప్రపంచానికి ఒక సందేశం ఇస్తుందని, భారతదేశాన్ని ముందుండి నడిపించే శక్తిరథానికి ఆంధ్రప్రదేశ్ సారధ్యం వహిస్తుందన్నారు. భారతదేశంలో గ్రీన్ పవర్ హౌస్‌గా మారుతున్న ఆంధ్రప్రదేశ్ పై నమ్మకంతో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన రెన్యూ చైర్మన్, సిఇఓ సుమంత్ సిన్హాకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో.. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ .., రెన్యూ చైర్మన్ సుమంత్ సిన్హా మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిందన్నారు. ఇందులో నారా లోకేష్ బాబు కృషి ఎనలేదని, తండ్రికి తగ్గ తనయుడుగా మంత్రి నారాలోకేష్ బాబు అడుగులేస్తున్నారని చిత్తూరు ఎంపీ కొని యాడారు. పునరుత్పాదక ఇంధన పెట్టుబడులకు సంబంధించి 2029 నాటికి 72 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని సాధించాలనే లక్ష్యంగా లోకేష్ బాబు ముందుకుసాగడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ పై నమ్మకంతో పాటు గ్రీన్‌ఎనర్జీ లక్ష్యాల సాధనకు ఏపీసిద్ధంగా ఉందనడానికి ఇదో నిదర్శనమన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందనీ, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేస్తుందని చెప్పారు.

# శ్రీ కాలభైరవ స్వామికి అభిషేక పూజలు



**కల్లూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే16,**
పులిచెర్ల మండలం జాండ్రపేట మల్లేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ కాల భైరవ స్వామికి అభిషేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు. ఉభయ దారులుకే రాజారాం కుటుంబ సభ్యులు శ్రీ కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# వైభవంగా ద్రౌపతి కళ్యాణం



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 16:**
ఎస్ఆర్ పురం మండలం, 49. కొత్తపల్లి మిట్ట మహాభారతం ఉత్సవం భాగంగా శుక్రవారం ద్రౌపతి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. సంజీ వంశికులు సుబ్రహ్మణ్యం రెడ్డి, సంపూర్ణమ్మ, పురుషోత్తం, లక్ష్మి, ద్రౌపతి కళ్యాణ ఉత్సవము ఉభయ దారులుగా వ్యవహరించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నాగరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగ యాత్ర



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే16:**
తిరుపతి జిల్లా,సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెంలో భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగయాత్ర అద్భుతంగా నిర్వహించబడింది. స్థానిక బస్‌స్టాండ్ ఆవరణలో జరిగింది. ఈ యాత్ర దేశభక్తిని చాటిచెప్పే విధంగాసాగింది. విద్యార్థులు, యువత, పౌరులు పాల్గొని జాతీయ పతాకాలను ఊపుతూ దేశభక్తిని ప్రదర్శించారు. "భారత్ మాతాకి జై", "వందే మాతరం", జై జవాన్ వంటి నినాదాలతో పరిసరాలను మార్మోగించారు. ఈ సందర్భంగా డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ భారత సైన్యం పోషిస్తున్న పాత్రను ప్రశంసిస్తూ, దేశ రక్షణలో వారి త్యాగాలు మాటల్లో చెప్పలేని వని కొనియాడారు. యువతలో దేశభక్తి మంత్రమై ప్రతిధ్వనించేలా ఈ యాత్ర అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మురళీ, ఢిల్లీ ప్రకాష్, సూర్య నారాయణ, పి ఆనంద్, తడ శ్రీను, విజయ కుమార్, వెంకటేష్, సుదర్శనంరెడ్డి, శ్రీధర్, చిరంజీవి, సాగర్, రమణయ్య, శ్రీను, అశోక్, రాజు, బేబీ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# డాలర్స్ దివాకర్ రెడ్డి"నీ మర్యాద పూర్వకంగా కలసిన

## యువత అధ్యక్షుడు కె.జితేంద్ర రెడ్డి



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే16:**
తిరుపతి తుడా చైర్మన్‌గా నూతన బాధ్యతలు చేపడుతున్న "డాలర్స్ దివాకర్ రెడ్డి"ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, ఘనంగా సన్మానిస్తున్న వెదురుకుప్పం మండలం ఆంధ్రప్రదేశ్ రెడ్డిసంఘం చిత్తూరు యువత అధ్యక్షుడు కె.జితేంద్ర రెడ్డి కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మకు సీఎం సారె

## సీఎం నారా చంద్రబాబు తరఫున అందించిన ప్రభుత్వ విప్ ఎంఎల్సి కంచర్ల శ్రీకాంత్





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 16:**
కుప్పం గ్రామ దేవత శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా శుక్రవారం సుమంగళి వ్రతంలో భాగంగా ప్రభుత్వ విప్ ఎంఎల్సి కంచర్ల శ్రీకాంత్ అమ్మవారికి తాళి బొట్టు, గాజులు, పసుపు, కుంకుమ, సారె అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరఫున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మ వారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తాదులకు, కుప్పం నియోజకవర్గ ప్రజలకు అమ్మ వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కడా పిడి వికాస్ మర్మత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, పిఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు, ఆలయ చైర్మన్ బి.ఎం.కే రవిచంద్ర, టీటీడీ బోర్డు నెంబర్ శాంతారం, గోపీనాథ్, సత్యేంద్ర శేఖర్, ఆర్ఆర్ రవి, కూటమి సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 16:**
అన్నమయ్యజిల్లా పీలేరు విజయవాడ స్టేట్ టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్ సూపరింటెం డెంట్ ఎస్.మధు శుక్రవారం పీలేరు ఎక్సైజ్ స్టేషన్‌ను అకస్మికంగా సందర్శించారు. ఈ తనిఖీల సమయంలో ఆయన స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఎక్సైజ్ సంబంధిత కార్యకలాపాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా క్రైమ్ స్టేటస్, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి మరియు స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఎస్.మధు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'నవోదయం 2.0' కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి, పీలేరు స్టేషన్ పరిధిలో తీసుకోవలసిన చర్యలపై సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. ఇది రాష్ట్రంలోని అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలను నియంత్రించడమే లక్ష్యంగా రూపొందిం చబడిన ప్రాధాన్యమైన ప్రణాళిక. ఈ దిశగా ముందడుగు వేయాలంటే, స్థానిక స్థాయిలో అధికారులు గట్టిచర్యలు తీసుకోవడం అవస రమని ఆయన పేర్కొన్నారు. తన సందర్శనలో ఆయన స్టేషన్ సిబ్బందితో ముఖాముఖి చర్చ నిర్వహించి, వారి అభిప్రాయా లు, ఫీల్డ్ లెవల్‌లో ఎదురవుతున్న సవాళ్ళు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పీలేరు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వి.సుబ్బారె డ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి మండవల్లి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గారిచే

## ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయ నూతన భవనం ప్రారంభోత్సవం







**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే16:**
కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని రాష్ట్ర రవాణాశాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ చౌడేపల్లి మండలం కాటిపేరి పంచాయితీలో ఆచార్య ఎన్.జి.రంగా విశ్వ విద్యాలయం, తిరుపతివారిచే 58 ఎకరాలలో రూ.2.74 కోట్లతో నూతనంగా నిర్మించిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని, పుంగనూరు-కుప్పం, రొంపిచెర్ల- తిరుపతి ఏపిఎస్ ఆర్‌టిసి బస్సు సర్వీసులను జిల్లా ఇన్చార్జి మంత్రి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 11 నెలలు పూర్తి అవుతున్నదని, రాష్ట్ర ముఖ్య మంత్రి నేతృత్వంలో రాష్ట్రంలో సుభిక్ష మైన పరిపాలన అందిస్తున్నారని, ఇందులో భాగంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. ముఖ్య మంత్రి చిత్తూరు జిల్లా వాసిగా జిల్లాలో మహోన్నతమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాయంత్రాంగం ద్వారా జిల్లాలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు విద్యారంగంలో రాణిస్తే రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు వస్తుందని, విద్యారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. ఇందులో భాగంగా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం కాటిపేరి పంచాయితీలో ప్రైవేట్ కళాశాలల భవనాలకు ధీటుగా 58 ఎకరాలలో రూ.2.74 కోట్లతో ఆచార్య ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయం, తిరుపతి వారిచే వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనం ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి అర్హుడికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అందుతున్నాయని, మహిళలు ఆర్థిక స్వావలంభన పొందేలా సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించారన్నారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు దీపం-2 పథకం కింద లబ్ధిదారులకు సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచిత రీఫిల్లింగ్ అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళుతు న్నారన్నారు. ఇందుకు ఖర్చు అయ్యే సుమారు రూ.3,500 కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా పెన్షన్‌లు, ఇల్లు లేని ప్రతి పేదవారికి స్వంత ఇల్లు నిర్మించే కార్యక్రమం చేపట్టిందన్నారు. తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ కార్యక్రమాలను త్వరలో ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. మామిడి పంటకు, పాలకు గిట్టుబాటు ధరకల్పించేలా చర్యలుతీసుకుంటున్నారన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొద టిసారి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ఈ కళాశాల 58 ఎకరాలలో రూ.2.74 కోట్లతో సువిశాలంగా,పూర్తి మౌలిక సదు పాయాలతో నిర్మించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయంలో సాంకేతికత, మెళకువలు సంపాదించుకోవాలన్న యువతకు భవిష్యత్తులో ఆచార్య ఎన్.జిరంగా విశ్వవిద్యాలయం చాలా ఉపయో గపడుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువత వ్యవసాయ రంగంలో అడుగుపెట్టేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కళాశాలకు 30 సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. పశువైద్య విశ్వ విద్యాలయం త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. పాలి టెక్నిక్ కళాశాల ఏర్పాటుతో చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ, పశు పోషణ రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అదేవిధంగా పుంగనూరు తెలుగుదేశం పార్టీనాయకులు మాధవరెడ్డి సుహేల సయ్యద్ బాషా ఆచార్య ఎన్. జి.రంగా విశ్వ విద్యాలయం, తిరుపతి అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.సుమతి, డైరెక్టర్ అఫ్ రీసెర్చ్ డా.సత్యనారాయణ, పుంగ నూరు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, పలమనేరు ఆర్డీఓ భవానీ, తహసిల్దార్ హనుమంత్ నాయక్, ఎంపిడిఓ లీలా మాధవి, నాయకులు చల్లాబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పెద్ద ఎత్తున మహిళ లు పాల్గొన్నారు.

# బోయకొండ గంగమ్మ సేవలో మంత్రి మండిపల్లి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే16:**
చిత్తూరు జిల్లాను అన్ని విధాల ముందుకు తీసుకువెళ్లడంలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలో పర్యటించడం జరుగుతున్నదని జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు జిల్లా ఇంచార్జ్ మంత్రి పుంగనూరు నియోజక వర్గం పర్యటనలో భాగంగా శుక్రవారం శ్రీ బోయకొండ గంగమ్మను జిల్లాఇన్చార్జి మంత్రి మరియు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వాసిగా ముఖ్యమంత్రి జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నారన్నారు. ఇందులో భాగంగా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి కాటిపేరిలో రూ.2.74 కోట్లతో ఆచార్య ఎన్‌జిరంగా విశ్వవిద్యాలయం తిరుపతికి అనుబంధంగా వ్యవసాయ అధునాతన భవనం కలిగిన పాలీటెక్నిక్ కళాశాల ప్రారభో త్సవం చేసుకున్నామన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలతో సమానంగా పుంగనూరు నియోజక వర్గ అభి వృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలను అభివృద్ధి చేయడంలో భాగంగా పారిశ్రామిక అభివృద్ధిసాధించేలా ప్రతి నియోజకవర్గానికి సెజ్ (ఎస్ఈజెడ్)ను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూముల లో పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ఔత్సాహిక పారి శ్రామిక వేత్తలకు చేయూ తనందించేలా ఎంఎస్ఎంఈ టెక్ పార్క్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి బోయ కొండలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై దాన్యం కొనుగోలు



**రాజన్న సిరిసిల్ల :** యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రుద్రంగి జి.పి. కార్యాలయం నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని , వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియా లో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటివ్ వార్తల స్పందించాలని, తప్పుడు వార్తలను తీప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు.

రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగ్లు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసర మైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. తడిచిన ధాన్యాన్ని కూడా రైతు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. జనవరి 26, 2025 తరువాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57, 467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ. ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వా నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్దంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.

ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ మీడియా సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలు ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ.

రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని అన్నారు.

గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.

ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు.

ధాన్యం రవాణా కు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు.

ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.

గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు.

# కల్లూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రికార్డులను పరిశీలించి...**
**వైద్య పరీక్షలు చేయించుకున్న మంత్రి**
**ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల పై వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి..**
**మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం..**
**ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించండి... అలసత్వం వద్దు**
**జిల్లా ఇన్చార్జ్ మంత్రి,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి**

**పులిచెర్ల,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే16:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణ కు వైద్య ఆరోగ్య శాఖను బలోపేతం చేస్తూ చర్యలు చేపట్టతోందని అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయి లో ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందాలని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి పులిచెర్ల మండలం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఆకస్మిక తనిఖీలో భాగంగా రోజువారి ఓపి వివరాలు, అందుబాటు లో గల మందుల వివరాలు, 108,104 వాహనం ద్వారా అందించే సేవలు, అత్య వసర సమయాలలో అందించే వైద్య సదుపాయాల పై వివరా లను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి మాట్లాడు తూ ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని చర్యలు చేపడు తోందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందించడంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర సేవలు అందించేందుకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు వచ్చే రోజువారి ఓపి రిజిస్టర్ ను పరిశీలించి పేషంట్లకు సంబం ధించిన సమగ్ర వివరాలను వారి ఆరోగ్య సమస్యలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని మంత్రి ఆదేశించారు. డాక్టర్లు వచ్చే పేషెంట్ల యొక్క ఆరోగ్య సమస్యల ను తెలుసుకొని సకాలంలో స్పందించి వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల కు ప్రభుత్వ ఆసుపత్రులపై ఉన్న నమ్మకం మరింత పెరిగేందుకు అవకాశం ఉంటుం దన్నారు. ఈ దిశగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బాధ్యతా యుతంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు చల్లాబాబు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,సిబ్బంది కలరు.



## బాల్యవివాహాలు, ఫోక్సో చట్టంపై
# యన్ హెచ్ ఆర్ సి సి ఎఫ్ అవగాహన కార్యక్రమం



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే16:**

వి.కోట మండలం, జౌనిపల్లి పంచాయతీ, కె.నక్కనపల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్ అలివేల మ్మ నిర్వహించిన" కిశోరి వికాసం(కౌమార దశలో ఇనుము లోపం... రక్త హీనత) కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ పలమనేరు నియోజకవర్గం అధ్యక్షుడు యస్.జిక్రియ మాట్లాడుతూ ఎక్కడ చూసిన ఆడబిడ్డల పై అఘాయి త్యాలు ఎక్కువగా ఉన్నాయని ఆడ బిడ్డలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని బాల్యవివాహాలు, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ నియోజకవర్గంలో ఎక్కడైనా సరే బాల్యవివాహాలు జరిగి నా, ఆడ బిడ్డలపై అఘాయిత్యాలు జరిగినా మా సంస్థ దృష్టికి తీసుకువస్తే వారు ఎంతటి నాయకులైనా, అధికారు లైనా మా సంస్థ ఉపేక్షించేది లేదని మా దృష్టికి తెచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని మా సంస్థ ప్రజల కోసం 24/7 అందుబాటులో ఉంటుందని తెలి యజేశారు. పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, కార్యకర్తలు, ఎ యన్‌యమ్, ఆశా వర్కర్లు, మహిళా పోలీస్, గ్రామ పెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# ఆకస్మిక తనిఖీలలో మంత్రి



**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే16:**

వీ.కోట మండల కేంద్రంలోని దాసార్లపల్లి వద్ద జరుగుతున్న హంద్రీనీవా సృజన స్రవంతి - రెండోవ దశ కుప్పం ఉపకాలువ పనులను పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డితో కలసి పరిశీలించిన నీటి పారుదలశాఖా మంత్రి నిమ్మల రామానాయుడు.... ఈ సంద ర్భంగా పనులను పరిశీలించి ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా జూన్ నెలాఖరుకు పనులు పూర్తి చేయాలని లక్ష్యంతో ఉన్నట్లు ఆయన మీడియాకు వివరించారు. గత ప్రభుత్వంలో జగ న్మోహన్ రెడ్డి హంద్రీనీవా అంశంలో చేసిన స్టంట్ లపై ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, వీ.కోట మండల నాయకులు రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు, ఈశ్వర్ గౌడు, నారాయణ స్వామి,సోమశేఖర్, శబరీష్, మహిళా అధ్యక్షురాలు శివకు మారిలతో పాటు ఇరిగేషన్, మండల స్థాయి అధికారులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## విశాఖలో నిర్వహించే యోగా డే రికార్డు సృష్టించాలి

-మొదటిపేజీ తరువాయి

థీమ్‌తో రాష్ట్రంలో ప్రచారం చేపట్టాలి. దీని కోసం ప్రజలను సన్నద్ధం చేసేందుకు ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలి. ఈ నెల రోజులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో యోగా ప్రాక్టీస్ జరగాలి. దీని కోసం ప్రైవేటు వ్యక్తులు, శిక్షకులు, యోగా అసోసియేషన్లు, నిపుణులను భాగస్వాములను చేయాలి. నెలరోజుల పాటు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ప్రజలకు యోగా పై శిక్షణ ఇవ్వాలి. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారిని గుర్తిస్తూ సర్టిఫికెట్ ఇవ్వాలి. రాష్ట్రంలో గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా యోగా డేలో పాల్గొనే అంశంపై ప్రజల నుంచి రిజిస్ట్రేషన్లు తీసుకోవాలి. అదే విధంగా రాష్ట్రంలోని స్కూళ్లు, కాలేజీల విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలి. యోగా అనేది ప్రాథమిక బాధ్యత అనేలా ప్రతిఒక్కరూ భావించాలి. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలి. రాష్ట్రంలో ప్రతి చోటా యోగాపై నెలరోజుల పాటు విస్తత చర్చ జరగాలి. మనం నిర్వహించే యోగా డే విస్తత ప్రాచుర్యం కల్పించడానికి ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థల సహకారాన్ని తీసుకోవాలి. ఎపిలో జరిగే యోగా డే గత 10 ఏళ్ల కార్యక్రమాలను తిరగరాసేలా ఉండాలి" అని సిఎం చంద్రబాబు సూచించారు. ఆర్‌కె బీచ్‌లో ప్రధాని కార్యక్రమం, ప్రజల పాల్గొనే ప్రాంతాలు, నిర్వహణపై అధికారులు ప్రజెటేషన్ ఇచ్చారు. ఆర్కె బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు అన్ని చోట్లా ప్రజలు యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ రోడ్ వరకు సుమారు 2.5 లక్షల మంది యోగాలో పాల్గొనేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. యోగా నిర్వహించేందుకు 68 ప్రాంతాలు గుర్తించారు. ఆర్కే బీచ్, రుషికొండ, స్కూల్, క్రికెట్, పోలీస్, స్పోరట్స్, నావీ ప్రాంగణాలతో పాటు పలు ఖాళీ ప్రదేశాలను యోగా నిర్వహణకు గుర్తించారు. ఈ 68 లోకేషన్ల ద్వారా 2,58,948 మంది యోగా సాధనకు అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రకటించి 10 ఏళ్లు పూర్తియిన సందర్భంగా, ప్రధాని పాల్గొనే విశాఖ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని సీఎం సూచించారు. ఇందులో భాగంగా 5 లక్షల మంది భాగస్వాములు అయ్యేలా ఆర్కె బీచ్ నుంచి శ్రీకాకుళం వరకు బీచ్ పొడవునా అన్ని అనుకూల ప్రాంతాల్లో ప్రజలను ఆహ్వానించి యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చొరవతో జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా డేగా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. యోగా డే రోజుల ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగా సాధన ఉంటుంది. 2015లో తొలిసారి అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు 36 వేల మందితో ఒకే వేదికపై నిర్వహించిన కార్యక్రమం గిన్నిస్ రికార్డుకు ఎక్కింది. తొలి ఏడాది 84 దేశాల్లో యోగాను నిర్వహించారు. ప్రపంచంలోని 170కి పైగా దేశాలు యోగా డే ను ప్రస్తుతం నిర్వహిస్తున్నాయి. 2023లో సూరత్‌లో 1,53,000 మందితో ఒకే చోట అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరిపి మరోసారి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లకు ఎక్కింది. సూరత్ తరహా మోడల్‌లో విశాఖలోనూ యోగా దినోత్సవాన్ని నిర్వహించి ఈసారి ఆ రికార్డును తిరగరాయాలని సీఎం సూచించారు..

## మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై దర్యాప్తు చేయించగలరా..

-మొదటిపేజీ తరువాయి

ఆయన ఆరోపించారు. దురదృష్టవశాత్తూ ఇది బహిరంగంగా రహస్యంగానే ఉందని వ్యాఖ్యానించారు. దఈ 30 శాతం కమీషన్ ప్రభుత్వంలో కమీషన్లు లేనిదే మంత్రులు ఏ ఫైల్ మీద సంతకం పెట్టడం లేదని మంత్రి కొండా సురేఖ బహిరంగంగానే చెప్పారని కేటీఆర్ అన్నారు. సచివాలయం ముందే కాంట్రాక్టర్లు ధర్నాకు దిగడం ఈ అవినీతి బాగోతాన్ని బట్టబయలు చేస్తుందని చెప్పారు. మంత్రి కొండా సురేఖ తెగించి కమీషన్లు తీసుకుంటున్న మంత్రుల పేర్లను బయటపెట్టాలని కోరారు. మంత్రి కొండా సురేఖ చేసిన అవినీతి ఆరోపణలపై దర్యాప్తునకు ఆదేశించగలరా అని రేవంత్ రెడ్డి, రాహుల్‌గాంధీని ప్రశ్నించారు

# జవాన్లకు సెల్యూట్

-మొదటిపేజీ తరువాయి

తరువాతే ప్రధాని మోదీ ఆపరేషన్ సింధూర్కు శ్రీకారం చుట్టారని చంద్రబాబు గుర్తు చేశారు. జాతీయ పతాకాన్ని చూడగానే అందరిలోనూ ఉత్సాహం ఉరకలు వేస్తుందని, అలాంటి జెండాకు రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య ఈ ప్రాంతానికి చెందినవాడే కావడం గర్వకారణమని అన్నారు. అత్యంత కఠిన పరిస్థితుల్లో సరిహద్దుల్లో రాత్రి పగలు తేడా లేకుండా దేశాన్ని కాపాడుతున్న జవాన్లకు చేతులెత్తి నమస్కరిస్తున్నానని చంద్రబాబు అన్నారు. వాళ్లు పోరాడటం వల్లే తాము ఇక్కడ క్షేమంగా ఉండగలుగుతున్నామని చెప్పారు. దేశ బలం.. బలగం మొత్తం సైనికులేనని ప్రశంసించారు. దేశ త్రివిధ దళాల పరాక్రమం ఎలాంటిదో ప్రపంచం మొత్తం చూసిందని, దేశ విదేశాల్లో ఉండే శత్రువుల గుండెల్లో రైళు పరుగెడుతున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఎవరి జోలికి వెళ్లబోమని, ఉగ్రవాదులు తమ జోలికి వస్తే మాత్రం వారికి అదే చివరి రోజు అవుతుందని ఆపరేషన్ సింధూర్ రుజువు చేసిందని చెప్పారు.

# అంగనవాడి కేంద్రంలో వికాసం సమ్మర్ క్యాంప్



**పీలేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 16:**

అన్నమయ్యజిల్లా పీలేరు పట్టణంలో అజంతా టాకీస్ అంగన్వాడి కేంద్రంలో కిషోర్ బాలి కలు మరియు వారి తల్లులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప మాట్లాడుతూ కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు. వారు బాలికల మధ్య న్యూట్రిషన్, వ్యక్తిగత పరిశుభ్రత గురించి, అలాగే బాల్యవివాహాల ప్రస్తావనపై కూడా పాఠం చెప్పారు. బాల్యవివాహాల కారణంగా జరిగే అనర్థాలను, ఆరోగ్య సంబంధిత సమస్యలను వివరించారు. అలాగే, అంగన్వాడి కేంద్రాల ద్వారా బాల్యవివాహాల నిరోధం కోసం సరైన వయసులో పెళ్లి చేసుకోవాలని సూచించారు. ఆడ పిల్లల పెళ్లి వయసు 18 సంవత్సరాలు, మగ పిల్లల పెళ్లి వయసు 21 సంవత్సరాలు పూర్తైన తర్వాత మాత్రమే పెళ్లి చేయాలని సూచించారు. హక్కులు సంబంధ ప్రత్యేకంగా పిల వారి తల్లులకు స ఆన్‌లైన్ ఫ్రాడ్‌లు, సోషల్ మీడియాదు గురించి కూడా సోషల్ వర్కర్ డీ.లావణ్య పోక్సో చట్టం గురించి, పిల్లల హక్కుల రక్షణ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు ఎలా ఫిర్యాదు చేయా లి అనేదానిపై అవగాహన కల్పించారు. పిల్లలు, బాలికలు, వారి తల్లులకు ఈ చట్టం ద్వారా ఎలా సహాయం పొందగలరో, కుంభకోణాలు, దాడులు, ఇతర అన్యాయాలకు ఎదురుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలి కలు, వారి తల్లులు, అంగన్వాడి కార్యకర్తలు కే.చిన్నమ్మ మరియు జీ.లక్ష్మీదేవి పాల్గొ న్నారు.

# బిజినెస్

## బడ్జెట్ కార్ల సెగ్మెంట్‌లో పోటాపోటీ..
# ది బెస్ట్ కారు ఏదంటే?

భారతదేశంలో జనాభాపరంగా ముందు వరుసలో ఉంటుంది. ఈ జనాభాలో కూడా మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో మధ్యతరగతి కుటుంబాలకు సొంత కారు అనేది ఓ కల. కాబట్టి ఇలాంటి మధ్యతరగతి ప్రజలను ఆకట్టుకునేందుకు అన్ని కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లను రిలీజ్ చేస్తూ ఉంటాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీలు అయిన టాటా మోటర్స్, మారుతీ సుజుకీ కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లను రిలీజ్ చేశాయి. ముఖ్యంగా టాటా టియాగోతో మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్ పోటీ పడుతుంది. టాటా టియాగో బేస్ వేరియంట్ ధర రూ.5.70 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్ బేస్ వేరియంట్ ధర రూ.6.60 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. అయితే టాటా టియాగో, మారుతి సుజుకీ వ్యాగన్ ఆర్ రెండూ అధునాతన ఫీచర్లతో అందుబాటులో ఉన్నాయి. టాటా టియాగోలో 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ ఇతర ఫీచర్లు ఉన్నాయి. అయితే వ్యాగన్ ఆర్‌లో సెమీ-డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, 8 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ప్రయాణికుల భద్రత విషయానికి వస్తే టాటా మోటార్స్ టియాగో కారులో ముందు భాగంలో ఎయిర్‌బ్యాగ్‌లు, ఏబీఎస్, ఈఎస్‌సీ, ట్రాక్షన్ కంట్రోల్, ఇతర భద్రతా లక్షణాలతో ఆకట్టుకుంటుంది. ఈ కారు గ్లోబల్ ఎన్‌సీఏపీలో ఫోర్ స్టార్ భద్రతా రేటింగ్‌ను సాధించింది. మరోవైపు మారుతి సుజుకీ వ్యాగన్ ఆర్ ఇటీవల ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణిక లక్షణంగా అప్ డేట్ చేసింది. అలాగే ట్రాక్షన్ కంట్రోల్, ఏబీఎస్, ఈఎస్‌సీ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి. టాటా టియాగోలో 1.2 ఎల్



ఇన్‌లైన్ త్రీ-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజన్ ఉంది. అందువల్ల 82 బీహెచ్‌పీ శక్తిని 113 ఎన్ఎం పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు ఫైవ్-స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీ గేర్‌బాక్స్‌తో వస్తుంది. అలాగే ఈ కారు ఇంజన్ సీఎన్‌జీ ఎంపికతో కూడా అందుబాటులో ఉంది. మరోవైపు వ్యాగన్ ఆర్ కొనుగోలుదారులు 1.0 ఎల్ ఇన్లైన్ మూడు సిలిండర్ల పెట్రోల్ ఇంజిన్ లేదా 1.2 ఎల్ ఇన్లైన్ నాలుగు సిలిండర్ల పెట్రోల్ ఇంజిన్ నుంచి నచ్చినదాన్ని ఎంచుకోవచ్చు. రెండు ఇంజన్లు 5-స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీ గేర్‌బాక్స్‌తో వస్తాయి. అయితే సీఎన్‌జీ ఎంపిక మాత్రం 1.0 ఎల్ ఇంజిన్‌తో మాత్రమే అందుబాటులో ఉంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్, టాటా టియాగో రెండూ భారతీయ కొనుగోలుదారుల ప్రసిద్ధ ఎంపికలు అని నిపుణులు చెబుతున్నారు. అయితే కొనుగోలుదారులు మరింత భద్రత, మెరుగైన ఫీచర్లను కోరుకుంటే టాటా టియాగోను పరిగణించడం ఉత్తమమని పేర్కొంటున్నారు. ప్రాధాన్యత విశ్వసనీయత, ఇంజిన్ మెరుగుదల, ఇంధన సామర్థ్యం గురించి కారును కొనుగోలు చేసే వారైతే మారుతి సుజుకి వ్యాగన్ ఆర్‌ను ఎంచుకోవచ్చని పేర్కొంటున్నారు.

## సెన్సెక్స్ 1200 పాయింట్ల వృద్ధి



కొనుగోళ్ల మద్దతుతో దలాల్ స్ట్రీట్ భారీ లాభాల్లో సాగింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో గురువారం ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత ర్యాలీ చేశాయి. దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గుదలకు తోడు వడ్డీ రేట్లు తగ్గొచ్చనే అంచనాల నేపథ్యంలో సూచీలు రాణించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 1200 పాయింట్లు లేదా 1.48 శాతం పెరిగి 82,530కి చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 395 పాయింట్లు లేదా 1.60 శాతం లాభంతో 25,062 వద్ద ముగిసింది. నిఫ్టీ ఫైనాన్సీయల్ 1.3 శాతం, ఆటో 1.9 శాతం, ఐటి 1.2 శాతం, మెటల్ 1.7 శాతం చొప్పున లాభపడ్డాయి. స్మాల్ క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు 0.7 శాతం చొప్పున రాణించాయి. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.5.05 లక్షల కోట్లు పెరిగి రూ.439.94 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా అన్ని షేర్లు లాభాల్లో ముగిశాయి. టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్, ఎటర్నల్, మారుతీ సుజుకీ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.

## వైసీపీ నాయకుడు సంపంగి మృతదేహానికి నివాళులర్పించిన..
### మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 16:**



ఎస్ఆర్‌పురం మండలం.. 49 కొత్తపల్లి మిట్టగ్రామంలో వైఎస్ఆర్సీపి సీనియర్ నాయకుడు దాసరి సంపంగి అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందడం జరిగిం ది. సమాచారం అందుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, చిత్తూరు వైఎస్ ఆర్సీపి ఇన్చార్జి విజయా నందరెడ్డి కీర్తిశేషులు సంపంగి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీడిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నాయకులకు వైఎస్ఆర్సీపి పార్టీ అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షు లు గురువారెడ్డి, ఎంపీపీ సరిత జనార్ధన్,యువనాయకుడు శ్యామ్, స్మైలా,స్థానిక సర్పంచ్ డిల్లయ్య, ఎంపీ టీసీ సభ్యులు కోటిరెడ్డి బాబు, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి చందు రాజు, మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు గోవింద్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ యేసయ్య, జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య, రిటైర్డ్ టీచర్ దొరస్వామి, ప్రసాద్ రెడ్డి, హరి రెడ్డి, యుగంధర్, మణి, బాబు, మహేష్, నాయకులు పాల్గొన్నారు.

# సాలరీ అకౌంట్‌తో ప్రయోజనాలు..

సాలరీ అకౌంట్ కింద ఓవర్‌డ్రాఫ్ట్ ప్రయోజనం ప్రజలకు లభిస్తుంది. ఓవర్‌డ్రాఫ్ట్ అంటే అత్యవసర పరిస్థితుల్లో మీరు ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. అంటే మీ అకౌంట్‌లో డబ్బులు లేకున్నా ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా కొంత అమౌంట్‌ను పొందవచ్చు. చాలా మందికి బ్యాంకు అకౌంట్లు ఉంటాయి. అయితే కొన్ని ఖాతాల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. కానీ చాలా మందికి తెలియవు. బ్యాంకు అందించే వివిధ రకాల ఖాతాలు ఉన్నాయి. వీటిలో కరెంట్ ఖాతా, ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతా, సేవింగ్స్ ఖాతా మొదలైనవి ఉన్నాయి. సాధారణంగా చాలా మందికి పొందుపు ఖాతాల ఉంటాయి. మీరు ఆ అకౌంట్‌ను సాలరీ అకౌంట్‌గా మార్చుకోవచ్చు. ఇదిలా ఉండగా, సాలరీ అకౌంట్‌తో చాలా ప్రయోజనాలు ఉంటాయంటున్నారు నిపుణులు. ఆ ప్రయోజనాలు చాలా మందికి తెలియవు. దీనివల్ల ప్రజలు సాలరీ అకౌంట్‌ను నిర్వహించడానికి భయపడుతుంటారు. సాలరీ అకౌంట్ కింద ఓవర్‌డ్రాఫ్ట్ ప్రయోజనం ప్రజలకు లభిస్తుంది. ఓవర్‌డ్రాఫ్ట్ అంటే అత్యవసర పరిస్థితుల్లో మీరు ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు.



అంటే మీ అకౌంట్‌లో డబ్బులు లేకున్నా ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా కొంత అమౌంట్‌ను పొందవచ్చు. ఓవర్‌డ్రాఫ్ట్ సద్వినియోగం చేసుకున్న తర్వాత అత్యవసర పరిస్థితుల్లో మీరు డబ్బు అప్పుగా తీసుకోవాల్సిన అవసరం ఉండదు లేదా క్రెడిట్ కార్డును ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం ఉండదు. చాలా బ్యాంకులు సాలరీ అకౌంట్‌లకు బీమా కవరేజీని కూడా అందిస్తున్నాయి. మీరు దీని కింద ఆరోగ్య బీమా తీసుకుంటే ఆకస్మిక వైద్య ఖర్చుల గురించి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆరోగ్య బీమా వల్ల కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. నేటి కాలంలో వైద్య ఖర్చులు పెరుగుతున్నాయి. ఈలోగా బీమా మాత్రమే ఉపయోగపడుతుంది. అయితే, దీని కోసం మీరు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. మీ వేతనం అంత కాకపోతే ప్రభుత్వం రూ. 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమాను కూడా అందిస్తుంది. ఇది ఆయుష్మాన్ యోజన ద్వారా లభిస్తుంది. అయితే, ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి ఒక జీతం నిర్ణయించింది.

# స్పోర్ట్స్

## ఢిల్లీ క్యాపిటల్స్‌కు గుడ్ న్యూస్..
# స్టార్ ప్లేయర్ రాకకు లైన్ క్లియర్!

ఐపీఎల్ 2025 పునఃప్రారం వేళ ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఓ గుడ్ న్యూస్ అందింది. ఐపీఎల్ మిగిలిన మ్యాచ్‌లో ఆడేందుకు ముస్తఫిజుర్ రెహ్మాన్‌కు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ మంజూరు చేసినట్లు తెలుస్తోంది. అతడు శనివారం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో చేరనున్నట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. కాగా ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ వారం రోజులు వాయిదా పడడంతో చాలా మంది ఫారన్ ప్లేయర్లు తమ స్వదేశానికి వెళ్లిపోయారు. అయితే ఐపీఎల్ రీ స్టార్ట్ అవుతుండడంతో కొంతమంది తిరిగి భారత్‌కు రావడానికి సిద్ధపడితే, మరి కొంతమంది నిరాకరించారు. అందులో ఒకరు ఆస్ట్రేలియా యువ సంచలనం జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్. ఐపీఎల్ 16వ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు తన అందుబాటులో ఉండడని మెక్‌గర్క్ ఢిల్లీ ఫ్రాంచైజీకి తెలియజేశాడు. ఈ క్రమంలో మెక్‌గర్క్ స్థానంలో బంగ్లాపేసర్ ముస్తఫిజుర్ రెహ్మాన్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ తీసుకుంది. అయితే ఇక్కడే అస్సలు ట్విస్ట్ చోటు చేసుకుంది. ముస్తఫిజుర్‌తో ఢిల్లీ ఒప్పందం కుదుర్చుకున్నప్పటికి అతడు యూఏఈతో టీ20 సిరీస్ ఆడేందుకు దుబాయ్‌కు పయనమయ్యాడు. యాదృచ్ఛికంగా యూఏఈ-బంగ్లా సిరీస్ కూడా మే 17 నుంచి ప్రారంభం కానుంది. దీంతో అతడు తిరిగి భారత్‌కు వస్తాడా లేదా అన్న సందిగ్ధం నెలకొంది. ఎట్టకేలకు బంగ్లా క్రికెట్



బోర్డు అతడికి ఎన్‌వోసీ మంజూరు చేయడంతో ఢిల్లీ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఈ ఏడాది సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ ప్లేయర్లు మిచెల్ స్టార్క్, ఫాఫ్ డుప్లెసిస్ సైతం దూరమయ్యారు. ఈ ఏడాది సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇంకా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ మూడు మ్యాచ్‌లలోనూ ఢిల్లీ విజయం సాధిస్తే ఎటువంటి సమీకరణాలు అవసరం లేకుండా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తోంది.

## నేను కోచ్‌గా ఉండుంటే..
## రోహిత్‌కు అలా జరిగేది కాదు: రవిశాస్త్రి

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఇటీవలే తన 12 ఏళ్ల టెస్టు కెరీర్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మ తన రిటైర్మెంట్‌కు ముందు టెస్టు క్రికెట్‌లో కెప్టెన్‌గా, ఆటగాడిగా గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నాడు. న్యూజిలాండ్ చేతిలో భారత్ తొలిసారి టెస్టు సిరీస్ క్లీన్ స్వీప్ కావడం, ఆస్ట్రేలియాతో బీజీటీలో చిత్తుగా ఓడి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు దూరం కావడం వంటివి రోహిత్‌ను మానసికంగా దెబ్బతీశాయనే చెప్పుకోవాలి. రోహిత్ తన కెరీర్‌లో చివరి టెస్టు మ్యాచ్ మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియాపై ఆడాడు. ఆ తర్వాత బీజీటీలోని ఆఖరి మ్యాచ్ నుంచి హిట్ మ్యాన్ స్వచ్ఛందంగా తానంతట తనే తప్పుకున్నాడు. దీంతో కనీసం ఫేర్‌వెల్ మ్యాచ్ లేకుండానే రోహిత్ తన కెరీర్‌ను ముగించాడు. ఈ క్రమంలో భారత మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తను కోచ్‌గా ఉండుంటే, సిడ్నీ టెస్టులో రోహిత్ ఆడేవాడని రవిశాస్త్రి



వెల్లడించాడు. "ఐపీఎల్-2025 సీజన్ టాస్ సమయంలో రోహిత్ శర్మ ప్రాక్టీస్ చేస్తుండగా చాలాసార్లు చూశాను. కానీ ఆ సమయంలో అతడితో మాట్లాడటానికి తగినంత సమయం దొరకలేదు. ఓసారి మాత్రం అతడి దగ్గరకు వెళ్లి భుజంపై చేయి వేసి మాట్లాడాను. నేను కోచ్‌గా ఉండుంటే సిడ్నీ టెస్టు(బీజీటీలో ఆఖరి టెస్టు)లో ఆడకుండా ఉండేవాడివి కాదు అని చెప్పా. సిరీస్ అప్పటికి ఇంకా ముగియలేదు కాబట్టి కచ్చితంగా మిమ్మల్ని ఆడించేవాడిని. ఎందుకంటే 2-1తో ప్రత్యర్థి జట్టు ముందంజలో ఉన్నా, నేను వెనకడుగు వేసే వ్యక్తిని కాదు. ఆఖరి టెస్టు మ్యాచ్ 30-40 పరుగుల తేడాతో సాగింది. సిడ్నీ పిచ్ చాలా ట్రిక్కీగా ఉంది. రోహిత్ ఫామ్‌లో ఉన్న లేకపోయానా జట్టులో కచ్చితంగా ఉండాల్సిందే. ఎందుకంటే అతడు మ్యాచ్ విన్నర్. సరిగ్గా ఇదే విషయం రోహిత్ కూడా చెప్పాను. ఒకవేళ రోహిత్ ఆ మ్యాచ్‌లో ఆడి అక్కడ పరిస్థితులకు తగ్గట్టు జట్టును నడిపించి ఉంటే సిరీస్ సమమయ్యేది. అయితే ప్రతీ కోచ్‌కు వేర్వేరు స్టైల్స్ ఉంటాయి.

## ఐపీఎల్ ఛాన్స్ మిస్..
## కౌంటీల్లో ఇంగ్లండ్ వెటరన్..!



ఐపీఎల్ 18వ సీజన్‌లో ఆడే అవకాశం కోల్పోయిన ఇంగ్లండ్ వెటరన్ జేమ్స్ అండర్సన్ మళ్లీ మైదానంలోకి దిగనున్నాడు. కౌంటీల్లో ఆడేందుకు అంగీకరించిన అండర్సన్ ల్యాంక్‌షైర్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. వీడ్కోలు తర్వాత అతడు ఆడబోతున్న తొలి మ్యాచ్ ఇదే. దాంతో, మరోసారి ఈ లెజెండరీ పేసర్ బౌలింగ్ చూసేందుకు అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న ల్యాంక్‌షైర్ 42 ఏళ్ల అండర్సన్‌పై భారీ అంచనాలే పెట్టుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో మేటి ఆటగాళ్లను తన స్వింగ్‌తో బెంబేలెత్తించిన ఈ మాజీ పేసర్.. ఇప్పుడు కౌంటీల్లో చెలరేగిపోయేందుకు ఉవ్విళ్లూరుతున్నాడు. కౌంటీ ఛాంపియన్‌షిప్ డివిజన్ 2 మ్యాచ్ కోసం అండర్సన్‌ను తీసుకుంది ల్యాంక్‌షైర్. ఓల్డ్ ట్రఫోర్డ్ మైదానంలో మే 16, శుక్రవారం డెర్బిషైర్ జట్టుతో జరిగే మ్యాచ్‌లో జిమ్మీ బరిలోకి దిగనున్నాడు. నిరుడు జూలైలో రిటైర్మెంట్ ప్రకటించిన అండర్సన్.. ఆ తర్వాత ఇంగ్లండ్ పురుషుల జట్టు బౌలింగ్ కన్సల్టెంట్‌గా సేవలందించాడు. తన సుదీర్ఘ కెరియర్‌లో 188 టెస్టులు ఆడిన ఈ పేసర్.. 704 వికెట్లతో చరిత్ర సృష్టించాడు. మూడుసార్లు 10 వికెట్లు.. 32 పర్యాయాలు ఐదు వికెట్ల ప్రదర్శనతో ఔరా అనిపించాడీ పేస్ గన్. వయసు పెరుగుతున్నా కొద్దీ రాటుదేలిన అండర్సన్.. లార్డ్స్‌లో అరుదైన రికార్డు నెలకొల్పాడు. ఇక్కడ ఆడిన 29 టెస్టుల్లో 123 వికెట్లు పడగొట్టాడు. రిటైర్మెంట్ తర్వాత జిమ్మీ ఐపీఎల్ 18వ సీజన్ మెగా వేలంలో పాల్గొన్నాడు. రూ.2 కోట్ల కనీస ధరకు పేరు నమోదు చేసుకున్న ఈ పేస్ దిగ్గజంను ఏ ఫ్రాంచైజీ కొనేందుకు ఆసక్తి చూపలేదు. ల్యాంక్‌షైర్ స్క్వాడ్ : మార్కస్ హ్యారిస్(కెప్టెన్), జేమ్స్ అండర్సన్, టామ్ బెయిలీ, జార్జ్ బాల్డర్సన్, జార్జ్ బెల్, జోష్ బొహన్నన్, టామ్ హర్ట్లే, మ్యాటీ హర్ట్, కీటన్ జెన్నింగ్స్, మైఖేల్ జోన్స్, అండర్సన్ ఫిలిప్, ఓలీ సట్టన్, ల్యూక్ వెల్లస్, విల్ విలియమ్స్.